KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 193 | ఆదివారం 15 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

# నెరవేరిన కల..

## విశ్వవిజేతగా నిలిచిన సౌతాఫ్రికా



2 లో

# మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

● ఫోన్ ట్యాపింగ్ కేసులో మూడో దఫా విచారణ ● ప్రభాకర్ ఆదేశాలమీదే ఫోన్ ట్యాపింగ్: మాజీ ఉద్యోగుల స్టేట్‌మెంట్లు కీలకం ● విచారణలో సహకరించని ప్రభాకర్ రావు - ప్రశ్నలకు మౌనం, మళ్లీ ఎదురు ప్రశ్నలు ● ఎన్నికల తర్వాత రాజీనామా, నాలుగు గంటల్లో హార్డ్‌డిస్క్‌లు మాయం ● సిట్ కీలక ప్లాన్: నలుగురు నిందితుల సమగ్ర విచారణ ద్వారా నిజాలు వెలికితీయే యత్నం




2 లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారనే కేసులో ఇప్పటికే రెండుసార్లు ఆయనను సిట్ సుదీర్ఘంగా విచారించింది. ఈ క్రమంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ నోటీసులు పంపగా.. శనివారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ప్రభాకర్ రావు చేరుకున్నారు. అనంతరం సిట్ విచారణ మొదలైంది.

# బనకచర్ల టెండర్లు

## వెంటనే నిలిపివేయండి.. కేంద్రమంత్రికి ఉత్తమ్ లేఖ



2 లో

ఏపీలో గోదావరిపై అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్లకు సంబంధించి టెండర్లను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు శనివారం లేఖ రాశారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ–ఫీజుబిలిటి రిపోర్ట్(పీఎఫ్ఆర్)ను సైతం తక్షణమే తిరస్కరించాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన డీపీఆర్‌ను అడ్డుకోవాలన్నారు.



# మరోసారి ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్..

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెగ్యులర్ మెడికల్ చెకప్ కోసం గచ్చిబౌలిలోని ఏఐజీ హస్పటల్ కి వెళ్లారు. కేసీఆర్ తో ఆసుపత్రికి కేటీఆర్, హరీష్ రావు వచ్చారు. అయితే, నిన్న కొన్ని టెస్టుల తర్వాత ఈ రోజు మరోసారి ఆసుపత్రికి వెళ్లారు కేసీఆర్. కాగా, గత కొన్ని రోజుల నుంచి ఆయన జలుబుతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన వెంటనే నందినగర్ నివాసానికి వెళ్లనున్నారు. మరో ఐదు రోజుల పాటు బంజారా హిల్స్ లోని నందీనగర్ నివాసంలోనే కేసీఆర్ ఉండనున్నారు.

అయితే, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోని బాత్ రూంలో కాలు జారీ పడటంతో యశోద ఆస్పత్రికి కొన్ని రోజుల పాటు చికిత్స పొందారు. ఆ తర్వాత ఫామ్ హౌస్ లోనే రెస్ట్ తీసుకుంటున్నారు. ఇక, గత కొంతకాలంగా జలుబుతో ఇబ్బంది పడుతున్న ఆయన శుక్రవారం నాడు సాయంత్రం ఏఐజీ ఆస్పత్రిలో చెకప్ కోసం వెళ్లారు. మిగతా టెస్టుల కోసమని ఈరోజు మరోసారి వెళ్లారు.



# అంగరంగ వైభవంగా

# గద్దర్ అవార్డుల వేడుక

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా జరిగింది . సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. మెమెంటోతోపాటు నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందించారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటులు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

02

### ఎవరెవరు అవార్డు అందుకున్నారంటే..?

ఉత్తమ నటుడు: అల్లు అర్జున్
ఉత్తమ నటి: నివేదా థామస్ (35 చిన్న కథ కాదు)
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్
ప్రథమ ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
ద్వితీయ ఉత్తమ చిత్రం: పొట్టేల్
తృతీయ ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్
ఉత్తమ బాలల చిత్రం: 35 చిన్న కథ కాదు
ఉత్తమ ప్రజాదరణ చిత్రం: ఆయ్: మేం ఫ్రెండ్సండీ
ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ సిసిరోలియో (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిధ్ శ్రీరామ్: (నిజమే నే చెబుతున్నా)
ఉత్తమ నేపథ్య గాయని:శ్రేయా ఘోషల్: పుష్ప2 (సూసేటి అగ్గిరవ్వ)
ఉత్తమ కొరియోగ్రాఫర్: గణేష్ ఆచార్య (దేవర–ఆయుధపూజ)
ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ: చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్‌స్టర్)
ఉత్తమ హాస్యనటుడు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా2)
ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి)



2 లో

# కేటీఆర్‌పై కేసు నమోదు..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ ఈ మేరకు పోలీసులకు కంప్లైంట్ చేశారు. సీఎంని కించపరిచేలా, ఆయన ప్రతిష్టను దెబ్బ తీసే ఉద్దేశంతో కేటీఆర్ ఉద్దేశపూర్వకంగానే రెచ్చగొట్టేలా కామెంట్స్ చేశారని తన ఫిర్యాదులో తెలియజేశారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలతో కూడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ పేర్కొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం రేవంత్ మౌనానికి అర్థం ఏంటి

● బనకచర్లపై హరీశ్ రావు పీపీటీ ● పాలమూరు బిడ్డనంటూ రేవంత్ నిశ్శబ్దం ఎందుకు? ● కృష్ణా తరహాలో గోదావరి జలాలను ఎత్తుకెళ్లే కుట్రే బనకచర్ల ● తెలంగాణపై నష్టాన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రజా పోరాటానికి సిద్ధం



2 లో

కృష్ణా జలాల తరహాలోనే గోదావరి జలాలను చెరబట్టేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల రూపంలో కుతంత్రం చేస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఇప్పటి వరకు నకచర్లపై అఖిలపక్ష సమావేశం పెట్టలేదని విమర్శించారు.



2 లో


# కేసీఆర్ను కలిసాన లేదా అనేది ఇప్పుడు అనవసరం

● కేటీఆర్ మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్..
● అందుకే నోటీసులపై స్పందించా!
● వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఈజీ
● స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలె
● లేకుంటే జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# కాళేశ్వరం పనికిరాదు రద్దు చేయాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. బీజేపీతో బీఆర్ఎస్ కలవబోతుందనే కవిత ప్రకటనపై పలువురు రాజకీయ నేతలు స్పందిస్తున్నారు. తాజాగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు.



\- కూనంనేని సాంబశివరావు

● మావోయిస్టుల మృతదేహాలకూ గౌరవం లేదా ● కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోంది ● “నెలకు 8 వేల ఆదాయం ఉన్నవారు ధనికులా? ● నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలి

2 లో

# నేటి మాట

నువ్వు ప్రపంచాన్ని మార్చాలి అనుకుంటే ఇంటికి వెళ్ళి నీ కుటుంబాన్ని ప్రేమించు



\- మదర్ థెరిస్సా


# హెూం మంత్రి అనిత ఓ రబ్బర్ స్టాంప్..



2 లో

● జగనన్న దిశా యాప్‌ని శక్తి గా మార్చారు.. పేర్లు మార్చినా భావన మారదంటూ ఎద్దేవా ● రాష్ట్రం రావణకాష్టంలా మారింది.. ప్రజలకు రక్షణలేని పరిస్థితి ● పవన్ కళ్యాణ్ మౌనవ్రతం ఎందుకు? - 33 వేల మహిళల గల్లంతు అంశంపై వనిత ప్రశ్న ● లోకేష్ తల్లికి వందనం పథకాల్లో కోతలు పెట్టి విమర్శలకు తగినవాడయ్యారు - మాజీ మంత్రి వనిత ఆగ్రహం

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం..



# సరిగ్గా ఆరోజు జరిగిందదే

## మీడియాకు వివరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత తొలిసారి మీడియా సమావేశం నిర్వహించింది కేంద్రం. శనివారం శాఖ కార్యదర్శితో కలిసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో జరిగిన విమాన ప్రమాదం యావత్ దేశాన్ని కుదిపేసిందన్నారు. ప్రమాద సంఘటన వివరాలను మీడియాకు వివరించారు.

జూన్ 12న అహ్మదాబాద్‌లో కూలిపోయి కనీసం 260 మంది మృతి చెందారు. టేకాఫ్ తీసుకున్న తర్వాత విమానం 650 అడుగుల ఎత్తుకు వెళ్లింది ఆ తర్వాత క్రమంగా డౌన్ కావడం జరిగిందన్నారు. టేకాఫ్ అయిన సరిగ్గా ఒక నిమిషం తర్వాత మేఘనినగర్‌లోని మెడికల్ హాస్టల్ కాంప్లెక్స్‌పై విమానం కూలిపోయిందని అన్నారు.




2 లో

# హెూం మంత్రి అనిత ఓ రబ్బర్ స్టాంప్..

రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలా అనే ఆలోచన తప్ప మహిళలకు భద్రత కల్పించాలనే ఆలోచన లేదు ఈ కూటమి ప్రభుత్వానికి అని వైసీపీ మాజీ హెూంమంత్రి తానేటి వనిత ఆరోపించారు. జగనన్న మహిళలకు పెద్దపీట వేశారు.. జగనన్న దిశా యాప్ తెస్తే ఆ యాప్ ను ప్రస్తుత హెూంమంత్రి హేళనగా మాట్లాడారు.. కానీ, ఇప్పుడు అదే దిశా యాప్ పేరు మాత్రమే మార్చి శక్తి యాప్ అని పెట్టారని ఎద్దేవా చేసింది. దిశా చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తే లోకేష్ తెలుగు మహిళలందరినీ పోగేసి ఆ ప్రతులను తగలబెట్టించారు.. ఏపీని శ్రీలంక చేసేస్తున్నారు.. ప్రజలను సోమరిపోతులను చేసేస్తున్నారని బురదజల్లారు.. జగనన్నను విమర్శించి అంతకంటే ఎక్కువ పథకాలిస్తానని నమ్మించి ప్రజలను మోసం చేశారు అని తానేటి వనిత పేర్కొనింది.

అయితే, ప్రజలకు పథకాలు ఇవ్వాలని ఉన్నా కానీ, భయమేస్తోందని చంద్రబాబు చెబుతున్నారు.. 40 ఏళ్ల సీనియర్ అని చెప్పుకునే నాయకుడు అలా చెప్పడమేంటి అని మాజీ హెూంమంత్రి వనతి ప్రశ్నించింది. అమ్మఒడి పథకంలో 1000 రూపాయలు పాఠశాలల నిర్వహణకు తీసుకుంటే నారా లోకేష్ అనరాని మాటలు అన్నారు.. మరి ఇప్పుడు తల్లికి వందనం పథకంలో లోకేష్ 2 వేలు కోత పెట్టారు అని మండిపడింది. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టి నానా రకాలుగా వేధిస్తున్నారని ఆరోపించింది. ఏడాది కాలంగా ఎంతోమంది చిన్నారులపై అఘాయిత్యాలు జరిగాయి.. హెూంమంత్రి అనిత కనీసం బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పింది లేదని తానేటి వనతి పేర్కొనింది.

ఇక, హెూంమంత్రి అనిత ఓ రబ్బర్ స్టాంప్ మాదిరి మారారు అని మాజీ మంత్రి వనిత మండిపడింది. వైసీపీ వాళ్లకు ఏ పనీ చేయొద్దని చంద్రబాబు చెబుతున్నారు.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారు.. కులం, మతం చూడకుండా అందరికీ సంక్షేమం అందించాలని జగన్ చెప్పారు.. చంద్రబాబుకి.. జగన్ మోహన్ రెడ్డికి ఉన్న తేడా ఇదే అని ఆమె తెలిపింది. రాష్ట్రం రావణకాష్టంలాగా మారింది.. క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిపోయింది.. ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు.. 33 వేల మంది మహిళలు కనిపించకుండా పోయారన్నారు.. మరి ఇప్పుడు ఆ కనిపించకుండా పోయిన మహిళలను ఎవరు కనిపెట్టి తెస్తారని అడిగింది. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మౌనవ్రతం దాల్చారు.. పవన్ ఎందుకు మౌనవ్రతం దాల్చారో చెప్పాలని తానేటి వనిత క్వశ్చన్ చేసింది.

# కేటీఆర్‌పై కేసు నమోదు..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ ఈ మేరకు పోలీసులకు కంప్లైంట్ చేశారు. సీఎంని కించపరిచేలా, ఆయన ప్రతిష్టను దెబ్బ తీసే ఉద్దేశంతో కేటీఆర్ ఉద్దేశపూర్వకంగానే రెచ్చగొట్టేలా కామెంట్స్ చేశారని తన ఫిర్యాదులో తెలియజేశారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలతో కూడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ పేర్కొన్నారు.

అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై మాజీ సీఎం కేసీఆర్‌ను విచారణ కమిషన్ ప్రశ్నిస్తున్న సమయంలో ఇలాంటి కామెంట్స్ చేయడంతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజా శాంతికి భంగం కలిగించే అవకాశం ఉందని ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ పోలీస్ కంప్లైంట్ లో రాసుకొచ్చాడు. ఇక, ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. సాక్ష్యాధారాలను పరిగణలోకి తీసుకుని కేటీఆర్‌పై బీఎన్ఎస్ లోని సెక్షన్ 353(2), సెక్షన్ 352 కింద కేసు నమోదు చేశారు.

## మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

మొదటి పేజీ తరువాయి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు అత్యంత కీలకంగా ఉన్నారు. ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకే పనిచేశామంటూ కిందస్థాయి సిబ్బంది ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతి రావు, భుజంగరావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేశారు. గతంలో అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ప్రభాకర్ రావును విచారించగా.. ఆయన పోలీసులకు సహకరించని పరిస్థితి. పోలీసులు అడుగుతున్న ప్రశ్నలకు ధాటవేసే ధోరణిలో వ్యవహరించినట్లు సమాచారం. గతంలో జరిగిన అంశాలు తనకు గుర్తు లేదంటూ విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు విచారించిన నిందితుల స్టేట్‌మెంట్‌ను ముందు ఉంచి ప్రభాకర్‌రావును విచారిస్తున్నారు సిట్ అధికారులు.

సాధారణ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఆ తరువాత నాలుగు గంటల వ్యవధిలోనే ఎస్ఐబీ కార్యాలయంలోని హార్డ్ డిస్క్‌లు మాయం అయ్యాయి. ప్రణీత్ రావు వీటన్నింటినీ కూడా ధ్వంసం చేసి మూసీలో పడేశారు. ఎవరి ఆదేశాల మేరకు ధ్వంసం చేశారని గతంలో ప్రణీత్ రావును విచారించగా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ఇదంతా చేశానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే తాను ఎవరికీ ఆదేశాలు ఇవ్వలేదని ప్రభాకర్ రావు చెప్పుకొస్తున్నారు. ఆదేశాలు ఇస్తే అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలంటూ పోలీసులకే ఎదురు ప్రశ్నలు వేస్తున్న పరిస్థితి. అంతేకాకుండా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక ప్రశ్నలు సంధించగా.. ఆయన మౌనం వహించినట్లు సమాచారం.

ఈ క్రమంలో సిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నలుగురు నిందితులను ఒకచోట చేర్చి విచారించి ప్రభాకర్ రావు నుంచి సమాధానాలు రాబట్టాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ప్రభాకర్ రావుతో పాటు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతిరావులను కూడా విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం రేవంత్ మౌనానికి అర్థం ఏంటి

మొదటి పేజీ తరువాయి

శనివారం తెలంగాణ భవన్ లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన హరీశ్ రావు.. ఓవైపు ఈ ప్రాజెక్ట్ కోసం ఈ నెలాఖరులో టెండర్లు పిలిచేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతుంటే నిధులు, నిధులు ఆంధ్రాకే అన్నట్టుగా డిల్లీ పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు నోరుమెదపడం లేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్షాలను ఇర్రిటేట్ చేసే ఉద్దేశమే తప్ప ఇరిగేషన్ మీద శ్రద్ధ లేదని బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే మన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు ఉందన్నారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతోందన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోందని, ఉత్తమ్ కుమార్ ఉత్తిత్తి మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని పక్క రాష్ట్ర నాయకత్వానికి తాకట్టుపెడ్డారు. బనకచర్లపై మీ మౌనానికి అర్థం ఏంటని నిలదీశారు. 2 టీఎంసీల బాబ్లీ కోసం చంద్రబాబు 2008లో పెద్దపోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే ఎంత పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి తెలంగాణ ప్రజల వాయిస్ ను ఢిల్లీకి వినిపిద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ముందుకురాకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటానికి, న్యాయపోరాటానికి రూపకల్పన చేస్తామని హెచ్చరించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఆపాలని చంద్రబాబు లేఖరాస్తే పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి నిశబ్ధంగా ఉన్నారు. గోదావరి, కృష్ణానదులపై ఏ ప్రాజెక్టు కట్టాలన్నా అపెక్స్ కౌన్సిల్ అనుమతి ఉండాలని విభజన చట్టంలో ఉంది. కానీ ప్రాజెక్టు కట్టి గోదావరి ట్రైబ్యూనల్ ముందు ఎక్కువ వాటా పొందడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల వల్ల తెలంగాణకు నష్టం లేదు అని చంద్రబాబు చెప్పిన మాటలు అబద్ధం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని ఆనాడు చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి, తుమ్మిళ్ల, కల్వకుర్తి, నెట్టింపాడు, సుంకిశాళ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫిర్యాదులు చేశారు.

# కేసీఆర్ను కలిసాన లేదా అనేది ఇప్పుడు అనవసరం

కేసీఆర్ సంపూర్ణంగా ఆరోగ్యంగానే ఉన్నారని, రొటీన్ చెక్ అప్ కోసమే ఏఐజీ ఆస్పత్రికి వచ్చారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. శనివారం ఆమె మీడియాతో చిట్ చాట్ చేశారు. కాళేశ్వరం విచారణ సందర్భంగా ఫాంహౌస్ కు వెళ్లిన కవిత కేసీఆర్ ను కలవలేదనేది మీడియాలో ప్రధానంగా వచ్చింది. దీనిపై ప్రశ్నించగా నో కామెంట్ అంటూ దాటవేశారు. ఈ విషయంపై తాను మాట్లాడితే బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అంశానికి మీడియా ప్రాధాన్యం ఇవ్వదని, అందుకే ఆ విషయంపై సమాధానం చెప్పడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆమె చెప్పారు. కాంగ్రెస్ 18 నెలల పాలనలో ఫెయిల్యూర్ అయ్యిందని, అదే బీఆర్ఎస్ కు అడ్వాంటేజ్ కాబోతోందని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు

కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారత జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ విషయంపై బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 42% రిజర్వేషన్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు, రైల్ రోకోలు చేయనున్నట్టు ఆమె తెలిపారు. ఇదే అంశంపై ఈ నెల 17న మెదక్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో ఉద్యోగి మాత్రమేని, ముందు ఆయన కొలువు కాపాడుకోవాలని అన్నారు. తమ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. వాళ్ల అధినాయకత్వమే రేవంత్ కు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని చెప్పారు. కేటీఆర్ తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాబట్టే స్పందించానని కవిత చెప్పుకొచ్చారు. మే నెలలో నోటీసులు ఇచ్చినప్పుడు కూడా ఇలాగే స్పందించానని అన్నారు. అలాగే ఇప్పుడూ స్పం దించానని తెలిపారు.

# కాళేశ్వరం పనికిరాదు, రద్దు చేయాలి

## - కూనంనేని సాంబశివరావు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో..తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. శనివారం హనుమకొండలో కూనంనేని సాంబశివరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు.

కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని చెప్పారు. పోలీసుల కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# దందాలు నా ఇలాకాలో చెల్లవు.. మంత్రి గడ్డం వివేక్

తన ఇలాకాలో దందాలు, ఇల్లీగల్ బిజినెస్‌లు ఇక చెల్లవని అక్రమార్కులకు మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి వార్నింగ్ ఇచ్చారు.



సిద్దిపేట ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన ఆయన శనివారం మొదటిసారి నియోజవర్గానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రజలతో ప్రతి కార్యకర్త ఇంటరాక్ట్ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా తన సొంత చెన్నూరు నియోజకవర్గంలో అంతా ఇసుక దందాలు బంద్ చేయాలని మాస్ వార్నింగ్ ఇచ్చారు. మంత్రిగా మైనింగ్, కార్మిక శాఖకు న్యాయం చేస్తానని అన్నారు. ఎలాంటి అక్రమాలు జరిగినా.. పోలీసులు హుటాహుటిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ నిజాయితీగా పని చేయాలని.. ప్రజలకు సేవకులుగా ఉందామని మంత్రి వివేక్ పిలుపునిచ్చారు.

# బనకచర్ల టెండర్లు వెంటనే నిలిపివేయండి..

## కేంద్రమంత్రికి ఉత్తమ్ లేఖ

మొదటి పేజీ తరువాయి

1980లో గోదావరి జలాల ఒప్పందాన్నీ ఉల్లంఘించినట్లు అవుతుందని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్‌ను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు దక్కాల్సిన గోదావరి నది వాటా హక్కును ప్రత్యక్షంగా ధిక్కరించడమే అవుతుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జూన్ 2న నిర్వహించిన సమావేశంలో ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సజ్జన్ యాదవ్ చేసిన సూచన ఇందుకు అద్దం పడుతుందని తెలిపారు. అప్పటికే పీఎఫ్ఆర్ ఆమోదించినట్లు భావించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. డీపీఆర్ సమర్పించడం అంటే సీడబ్ల్యూసీ ఆమోదించినట్లే అవుతుందా అని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ కోసం కేంద్రాన్ని నిధుల కోసం ఒత్తిడి చేసిన అంశాన్ని జనవరి 22,2025న కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తోపాటు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసిన విషయాన్ని సైతం ప్రస్తావించారు. ఏపీ సీఎం ఈ ప్రాజెక్టు కోసం 2024, నవంబర్ 15న, డిసెంబర్ 29న కేంద్రప్రభుత్వాన్ని ఆశ్రయించారని తెలిపారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయం రూ.80,113 కోట్లు కాగా.. గోదావరి నుండి కృష్ణా వరకు రూ.13,511 కోట్లు అవుతుందని, కృష్ణా నుండి బొల్లపల్లి రిజర్వాయర్‌కు రూ.28,560 కోట్లు ఖర్చు అవుతుందని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. అదేవిధంగా బొల్లపల్లి నుండి బనకచర్ల హెడ్ రెగ్యులెటరీకి రూ.38,041 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారని పేర్కొన్నారు. కేంద్ర జలవనరుల కమిషన్‌తోపాటు గోదావరి-కృష్ణా నది బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఈ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగుతున్నదని మండిపడ్డారు. జీడబ్ల్యూడీటీ అవార్డు ప్రకారం చూసినా 1,486 టీఎంసీలలో 968 టీఎంసీలు తెలంగాణకు కేటాయించబడ్డాయని, ఈ నీటి వాటా కేటాయింపులపై సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ ఆమోదం కోసం వేచిచూస్తున్న తరుణంలో ఏపీ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ఎలా ప్రతిపాదిస్తుందని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఏపీకి ఎక్కడిదని నిలదీశారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఇచ్చిన లేఖలో సైతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తిస్థాయి ప్రతిపాదనలు తమకు అందలేదని రాసిన లేఖను ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర జలవనరుల సంఘం మార్గదర్శకాలు, ట్రిబ్యునల్ నిర్ణయాలు, అంతర్ రాష్ట్ర ఒప్పందాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.oo

# నెరవేరిన కల..

## విశ్వవిజేతగా నిలిచిన సౌతాఫ్రికా




అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్దలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గద ను మురిపెంగా గుండెలకు హత్తుకుంది.

ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్(136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా(66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్(21 నాటౌట్)జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ వెర్రిన్నే(7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.

మర్క్‌రమ్ అద్భుత సెంచరీ

ఐసీసీ ట్రోఫీని ముద్దాడాలనే దక్షిణాఫ్రికా కల నిజమైంది. లార్డ్స్‌లో తొలి రోజు నుంచి రసవత్తరంగా సాగుతూ.. ఆధిపత్యం చేతులు మారిన్న డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఏళ్లుగా తమను ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను ట్రోఫీని ఒడిసిపట్టింది. కగిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొట్టింది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కగా.. చీలమండ గాయంతో బాధపడుతూనే సారథి తెంబ బవుమా(66) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు.మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించిందీ జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా.

6 పరుగుల దూరంలో..

కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు. ఆ కాసేపటికే ట్రిస్టన్ స్టబ్స్(8)ను స్టార్క్ బౌల్డ్ చేసినా మర్క్‌రమ్, డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) ద్వయం కంగారూ పడలేదు. హేజిల్‌వుడ్ ఓవర్లో మిడ్‌వికెట్ దిశగా మర్క్‌రమ్ రెండు ఫోర్లు బాదాడు. అయితే.. చరిత్రాత్మక విజయానికి 6 పరుగులు అవసరం కాగా హేజిల్‌వుడ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయిన మర్క్‌రమ్.. హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కైలీ వెర్రిన్నే(7 నాటౌట్) స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదగా .. బవుమా బృందం 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. సరిగ్గా ఆరోజు జరిగిందదే

మొదటి పేజీ తరువాయి




650 అడుగుల ఎత్తుకు చేరుకున్న తర్వాత విమానం ఎత్తు కోల్పోవడం ప్రారంభమైంది. పైలట్ మధ్యాహ్నం 1:39 (జూన్ 12) గంటలకు ATCకి మేడే కాల్ ఇచ్చాడని తెలిపారు.

ATC ప్రకారం విమానాన్ని సంప్రదించడానికి ప్రయత్నించినప్పుడు ఎటువంటి స్పందన రాలేదు. సరిగ్గా ఒక నిమిషం తర్వాత విమానాశ్రయం నుంచి2 కి.మీ దూరంలో ఉన్న మేఘని నగర్‌లో విమానం కూలిపోయింది" అని పౌరవిమానయాన శాఖ కార్యదర్శి సిన్హా అన్నారు. గురువారం ప్రమాదానికి ముందు ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానం పారిస్-ఢిల్లీ-అహ్మదాబాద్ సెక్టార్ ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేసిందని సిన్హా చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు మంత్రి రామ్మోహన్ నాయుడు. ప్రమాదం తెలిసిన వెంటనే బోయింగ్ 787 సిరీస్ విమానాలను పరిశీలనకు డీజీసీఏకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. దేశంలో మొత్తం 34 బోయింగ్ విమానాలు ఉండగా, ఇప్పటికే 8 విమానాలను చెక్ చేసినట్లు చెప్పారు.

# అంగరంగ వైభవంగా గద్దర్ అవార్డుల వేడుక

మొదటి పేజీ తరువాయి




ఉత్తమ చైల్డ్ ఆర్టిస్ట్: అరుణ్ దేవ్ (35: చిన్న కథ కాదు), హారిక (మెర్సీ కిల్లింగ్)

ఫీచర్ ఫిల్మ్ ఆన్ నేషనల్ ఇంటిగ్రేషన్ కమ్యూనల్ హార్మోనీ సోషల్ అప్లిఫ్ట్: కమిటీ కుర్రాళు

ఉత్తమ చారిత్రక చిత్రం :రజాకార్
స్పెషల్ జ్యూరీ: దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్)
స్పెషల్ జ్యూరీ: అనన్య నాగళ్ల (పొట్టేల్)
స్పెషల్ జ్యూరీ: సుజిత్, సందీప్ (క)
స్పెషల్ జ్యూరీ: ప్రశాంత్‌రెడ్డి, రాజేశ్ (రాజు యాదవ్)
జ్యూరీ స్పెషల్ మెన్షన్ : ఫరియా అబ్దుల్లా (మత్తువదలరా)
ఉత్తమ తొలి చిత్రం: యదు వంశీ (కమిటీ కుర్రాళ్లు)

స్పెషల్ అవార్డ్స్

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ అవార్డు: మణిరత్నం
బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణ చంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

ఈ సందర్భంగా జ్యూరీ కమిటీనీ సత్కరించారు. మురళీ మోహన్, జయసుధ తదితరులు పురస్కారాలు అందుకున్నారు. వేదికపై పలువురు ఇచ్చిన ప్రదర్శనలు ఆహూతులను మెప్పించాయి.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



మోత్కూర్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ద్వారా గత ఆరు సంవత్సరాలుగా పైగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తం అవసరమైన వారికి ఇప్పిస్తూ అలానే రక్తదానం చేస్తూ వారి మిత్రులతో రక్తదానం చేపిస్తూ ఉన్నటువంటి మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపకుడు నవీన్ ను గుర్తిస్తూ శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా నార్కట్పల్లి లోని కామినేని హాస్పిటల్ లో మరియు నల్లగొండలోని రక్షా బ్లడ్ బ్యాంకుల్లో సన్మానం సన్మానం చేశారు.నవీన్ మాట్లాడుతూ రక్తం కోరతాలేని సమాజాన్ని నిర్మించడానికి మా ప్రయత్నం 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ దివ్య ప్రపుల్ల గారు, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ స్వాతి గారు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది గౌతం, సైదులు ,అనిత సంస్థ సభ్యులు శ్రీమన్ యాదవ్, కట్ట ప్రహ్లాద్, బోడ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమతత్వం

● సమాజానికి కృతజ్ఞతగా ముందుకు సాగుతాం

● జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

మోత్కూర్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు అడ్డగూడూరు మండలాల సమావేశానికి సభాధ్యక్షులుగా కూరెళ్ల శ్రీరాములు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భువనగిరి జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమేనని అన్నారు దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించేవరకు ఏ ఉద్యమాలు నిలబడలేకపోయాయి కానీ ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు కనుక సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్తు ఉద్యమ కార్యచరణతో ముందుకు సాగుతామని అన్నారు ఈ నేపాధ్యంలో జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాదిగలకు మాదిగ ఉప కులాలకు అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సూరారపు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ అడ్డ గూడూరు మండలం అధ్యక్షులు గజ్జల్లి వినోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మోత్కూర్ టౌన్ అధ్యక్షులు సతీష్ మాదిగ అడ్డగూడూరు మండల అధికార ప్రతినిధి నరేష్ మాదిగ అడ్డగూడూరు మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు సుంకిశాల యాదగిరి మాదిగ మోత్కూర్ టౌన్ నాయకులు వస్తుప్పుల కృష్ణ మాదిగ వడ్డేపల్లి జగన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలి

**● అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలి**

**-గుండు వెంకటనర్సు**

**చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**



మోత్కూర్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా వెంటనే అమలు చేసి, అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.దేశంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాదాన్యత కలిగిన చేనేత పరిశ్రమ,పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని విమర్శించ్చారు. చేనేత కార్మికులు నేసిన బట్టల నైపుణ్యాన్ని, ప్రతిభను దేశ, విదేశీయులు కొనియాడుతున్నా, వారి జీవన స్థితిగతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేసి, అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, కార్మిక సంఘం జిల్లా నాయకులు చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, జెల్ల వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



మోత్కూర్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): కూరెళ్ళ గ్రామంలో యువకుడు ఆవనగంటి నరేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదిపి రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎరుకల స్వామి గౌడ్ గడ్డం అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి ఘనగాని శ్రీనివాస్ నాయకులు నెమ్మాని బిక్షం భాష బోయిన యాద మల్లయ్య పాండు నరేష్ శంకరయ్య బుగ్గయ్య బూరుగు భాషయ్య నర్రముల నరసయ్య జంజీరాల సోమయ్య ఆవనగంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ పాట్రు డైరెక్టర్- పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్,14 జూన్ (క్రాంతి న్యూస్ ): సింగరేణి సంస్థలో డైరెక్టర్ – పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పి ఏ) గా గౌతమ్ పొట్రు నియమితులై, శనివారం, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ లో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ సమక్షంలో తన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ – ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్గా ఉన్న కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా, సి ఎం డీ ఎన్. బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, మరియు జీఎం – మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు లు కూడా గౌతమ్ పొట్రుకు అభినందనలు తెలియజేశారు.

## రాజి మార్గమే రాజా మార్గం



ములుగు,14 జూన్ (క్రాంతి న్యూస్ ): జాతీయ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల అనుసారము శనివారం ఉదయం 10:00 సమయం ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి.సూర్య చంద్ర కళా జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ రాజి మార్గమే రాజా మార్గంఅని,ఈ జాతీయ లోక్ అదాలత్ లో , కక్షి దారులు తమ కేసులను రాజి కుదుర్చుకొని, ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలియజేశారు అలాగే లోక్ అదాలత్ తమ కేసులను రాజి చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్ , ములుగు, జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జి, జీ. జ్యోష్ణ , ఎన్.రవీందర్, డి . ఎస్.పి.(ఎస్.డి.పి) ములుగు, ఇ.కిషోర్ డి. ఎస్.పి.(డి.సి.అర్.బి) బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి. హెచ్. వేణుగోపాల్ చారి , బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే . రుధిర, న్యాయవాదులు , వై.నర్సిరెడ్డి, ఏం.వినయ్ కుమార్, ఏం.వెంకటేశ్వరరావు ,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , కన్నోజు సునీల్ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ , డి. సుధాకర్, మేకల మానస,బల్ల ప్రతాప్,అర్. రాజకుమార్, ఓ. రాజేందర్, విజయ్ కుమార్ , సి హెచ్.కావ్య, తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులు,కోర్ట్ కానిస్టేబుల్స్ కోర్ట్ సిబ్బంది వివిధ బ్యాంకు మేనేజర్స్ కాక్షిదారులు పాల్గొన్నారు.

## రామ్ చరణ్ పెళ్లి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు




పాల్వంచ,14 జూన్ (క్రాంతి న్యూస్ ): గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు ఖాసీం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాల్వంచ సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజ నిర్వహించారు అనంతరం పినపాక సాయి సైదా దర్గా నందు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ రామ్ చరణ్ ఉపాసన ఇలాంటి పెళ్లి రోజులు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నరని అన్నారు ఈ కార్యక్రమంలో సాయి ,తేజ ,బాలాజీ ,సారయ్య, ఇర్ఫాన్, సందిఫ్ , భాషా, తదితరులు పాల్గొన్నారు



# ఏపీలో ఏడాది పాలనపై ఐవీఆర్ఎస్ సర్వే.. చంద్రబాబుకు వివరించిన అధికారులు..




అమరావతి ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఏపీలో టీడీపీ కూటమి పాలనకు ఏడాది పూరైంది. జూన్ 12వ తేదీతో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి పాలనకు సంవత్సరం పూర్తైంది. ఈ సందర్భంగా ఏడాది పాలనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు.. ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ పద్ధతిలో అభిప్రాయ సేకరణ జరిపారు. ఈ అభిప్రాయ సేకరణపై సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు పలు సూచనలు చేశారు. అవినీతిని సహించేది లేదన్న చంద్రబాబు.. ఏ శాఖలో, ఎవరు అవినీతికి పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని చంద్రబాబు సూచించారు. సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో.. అక్కడ సంతృప్తి పెంచేలా చూడాలని అన్నారు. నిరుద్యోగుల కోసం 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని, ఆగస్ట్ 15 కల్లా అన్ని పౌరసేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ద్వారా సేకరించిన అభిప్రాయాలలో ఎక్కువ మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదంటూ 85 శాతం మంది చెప్తే, పింఛన్లు ఇంటిదగ్గరే ఇస్తున్నారంటూ 87.8 శాతం మంది చెప్పారు. అలాగే ఉద్యోగుల ప్రవర్తన బావుందంటూ 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ విధానం ద్వారా తమ అభిప్రాయాలు తెలిపారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో.పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అవినీతి లేదంటూ 93.9 శాతం, ఇంటి దగ్గరే ఇస్తున్నారంటూ 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందంటూ 73.3 శాతం మంది.. పర్వాలేదంటూ 23.1 శాతం మంది చెప్పారు.

ఇక అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్లలో ఆహారం నాణ్యత బావుందంటూ 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారంటూ 80.8 శాతం మంది తమ అభిప్రాయాలు తెలియజేశారు. ఆస్పత్రులలో అందిస్తున్న సేవలకు సంబంధించి క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సర్వేలో సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ సేవల విషయానికి వస్తే.. రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

దేవాలయాల్లో సౌకర్యాలపై 68 శాతం మంది భక్తులు దర్శనం బావుందని చెప్తే, 63.6 శాతం మంది భక్తులు సౌకర్యాలు బావున్నాయని తెలిపారు. 77.7 శాతం మంది ప్రసాదం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీఎస్ఆర్టీసీ విషయానికి వస్తే శుభ్రత, సీటింగ్‌పై 53.4 శాతం, నీటి సౌకర్యం గురించి 45.2 శాతం, టాయిలెట్స్ గురించి 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాల విషయంపై 61.5 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని 69 శాతం మంది చెప్తే, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నట్లు తెలిపారు, 72.4 శాతం మంది ప్రయాణికులు సిబ్బంది ప్రవర్తన బావుందంటూ, 69.7 శాతం మంది రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

దీపం 2 పథకానికి సంబంధించి ఎక్కువ డబ్బు వసూళ్లు చేయట్లేదని 62.8 శాతం మంది అభిప్రాయపడ్డారు. నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నట్లు 75.1 శాతం మంది చెప్తే.. సరుకుల్లో నాణ్యత బావుందని 73.8 శాతం మంది తమ అభిప్రాయాలు తెలియజేశారు. ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం రైతులు, సమయానికి విత్తనాల సరఫరా జరిగిందంటూ 63 శాతం మంది రైతులు చెప్పారు. ఇక తమ ప్రాంతంలో డ్రగ్స్, గంజాయి సమస్య ఉందంటూ 27.4 శాతం మంది, పోలీసులు స్పందిస్తున్నారంటూ 54.5 శాతం మంది బదులిచ్చారు.

మహిళలకు పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం మంది తమ అభిప్రాయం తెలిపారు. పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం మంది చెప్తే, పోలీసులు సరైనన చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్‌కి సంబంధించి స్లాట్ బుకింగ్ విధానంపై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదంటూ 62.3 శాతం మంది చెప్పారు. ఉచిత ఇసుక విధానంపై జరిపిన సర్వేలో రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం మంది, లభ్యతపై 67.5 శాతం మంది, ధర పైన 61.1 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ సేవలకు సంబంధించి డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం మంది చెప్తే, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం మంది తమ అభిప్రాయాలు తెలిపారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం మంది ప్రజలు బదులిచ్చారు. ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం మంది తమ అభిప్రాయాలు చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలో అవినీతి లేదని 78.5 శాతమంది అభిప్రాయపడ్డారు.

# లోకేశ్ ఛాలెంజ్ స్వీకరించే దమ్ము జగన్ కు లేదా?

## : హెూంమంత్రి అనిత..



అమరావతి ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం నాడు అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె కుండ బద్దలు కొట్టారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనికి ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలను మంత్రి అనిత హెచ్చరించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా హెూంమంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డని, ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఎద్దేవా చేశారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హెూదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గు చేటు అంటూ వ్యాఖ్యనించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించకూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు.

వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్థించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటున్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై మంత్రి లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు.

రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే ఏపీలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పేటెంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం నగదు పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్సీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై హెూంమంత్రి అనిత మండిపడ్డారు.

# ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారు



విశాఖపట్నం ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరతారు.

ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు చేసి, ఒక యోగా ట్రైనర్‌ను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ, కేంద్ర ఆయుష్ విభాగాలతోపాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

# ఏపీలో డీఎస్సీ పరీక్షల తేదీలు మార్పు



అమరావతి ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఏపీ ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో డీఎస్సీ పరీక్షల తేదీల్లో మార్పులు జరిగాయి. ఈ నెల 20, 21 తేదీల్లో జరగాల్సిన పరీక్షలను జులై 1, 2 తేదీల్లో నిర్వహించనున్నట్టు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలు మార్చిన హాల్ టికెట్లను https://apdsc.apcfss.in లో జూన్ 25 నుంచి అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ మార్పును గమనించి మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోని వాటి ప్రకారం పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

# చంద్రబాబుది అంతా దగా.. మోసం.



ఏపీ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): మాజీ మంత్రి అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అంబటి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యిందన్నారు. చంద్రబాబు ఏడాది పాలన సందర్భంగా పెద్ద పెద్ద ప్రకటనలు చేశారు.. డప్పు కొట్టుకునే కార్యక్రమాలు చేశారు.. సూపర్ సిక్స్ చేసేశాం అంటున్నారు.. సూపర్ సిక్స్ లో ఏం అమలు చేశారో అర్థం కాలేదు.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్కరికీ 15వేలు ఇచ్చామన్నారు. తల్లికి వందనం పేరుతో 30లక్షలమందికి ఎగనామం పెట్టారని మండిపడ్డారు.

గతంలో జగన్ చేసినట్లే మీరు ఫాలో అయ్యారు కదా.. పచ్చి అబద్దాలు కూడా సిగ్గులేకుండా చెబుతారు చంద్రబాబు, లోకేష్.. చంద్రబాబు, లోకేష్ ప్రకటనల్లో వత్యాసం ఉంది.. జగన్ కంటే ఎక్కువ ఇస్తారని జనం మీకు ఓట్లేసి ఇప్పుడు అనుభవిస్తున్నారు.. జగన్ ఇచ్చిన దాంట్లో సగం కూడా చంద్రబాబు ఇవ్వలేదు.. రూ. లక్షా 58వేల 450కోట్లు అప్పు చేశారు చంద్రబాబు.. రాష్ట్రం శ్రీలంక అయిపోతుందన్న చంద్రబాబు ఇప్పుడు ఏం చెబుతారు అని ప్రశ్నించారు. రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ అభివృద్ధి అంటూ అబద్దాలు చెబుతున్నారు అని మండిపడ్డారు.

వైసీపీ నుంచి నాలుగు పేజీల మానిఫెస్టో రిలీజ్ చేశాం.. ఏడాదిలోనే 90శాతం హామీలు అమలు చేశాం.. 3.58కోట్లమంది లబ్దిపొందారు.. 2లక్షల 73వేల 756కోట్లు నేరుగా లబ్దిదారులకు ఇచ్చాం.. 4లక్షల 58వేల 360కోట్లు ఐదేళ్లలో ప్రజలకు అందించాం.. చంద్రబాబుది అంతా దగా.. మోసం.. ఏడాది అయినా లోకేష్ కు ఏమీ అర్థం కాలేదంటున్నారు.. ఆడబిడ్డ నిధి పథకం కింద ఏడాదికి 32వేల 480కోట్లు ఎగ్గొట్టారు.. దీపం పథకం కింద 4వేల 83కోట్లకు కేవలం 865కోట్లు ఇచ్చి దీపం పథకం ముగించారు.. కక్షసాధింపు తప్ప ఇచ్చిన మాట నిలబెట్టునే ఆలోచనే మీకు లేదని అన్నారు.

ఉచిత బస్సుకు 3వేల 500కోట్లు ఏడాదికి ఎగ్గొట్టారు..మహిళలనుమోసం చేశారు.. 50ఏళ్ల వయసుగల ఎస్సీ,ఎస్టీ మహిళలు 20లక్షలు ఉన్నారు%ొ% వారికి పెన్షన్ ఎగ్గొట్టారు.. నిరుద్యోగ భృతి అంటూ రెండోసారి మోసం చేశారు.. 20లక్షలమందికి 7వేల 200కోట్లు నిరుద్యోగులకు ఎగ్గొట్టారు.. అన్నదాతలు 53లక్షల 58వేల256మంది ఉన్నారు.. 1716కోట్లు అన్నదాత సుఖీభవ ఎగ్గొట్టారు.. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు.

కొమ్మినేని శ్రీనివాసరావుపై కేసు పెట్టడమేంటని సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టింది.. ఒక రాజకీయ పార్టీనిమరో రాజకీయ పార్టీ ఎప్పుడూ భూస్థాపితం చెయ్యలేదు.. మళ్లీ మీరు రాష్ట్రం నుంచి పారిపోవాల్సిందే.. మీ తప్పుడు కేసులకు ఎవరూ భయపడరు.. నువ్వు.. మీ అబ్బాయి భూస్థాపితం కాకుండా చూసుకోండి.. జగన్ రెండు వేలు లాగేశాడన్నావు.. ఇప్పుడు నువ్వు చేసేదేంటి.. ఆరోజు నువ్వు అన్నదే ఇప్పుడు మేం అంటున్నాం.. మీరు చేసే ప్రతిదానికి మూల్యం చెల్లించాల్సిందే అని అంబటి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## అమెరికా నుండి తిరిగి వచ్చిన కొప్పుల ఈశ్వర్ కోరు కంటి చందర్ కు విమానాశ్రయంలో స్వాగతం పలికిన నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్




రామగుండం,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): అమేరికలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కేటీ రామారావు నాయకత్వంలో కొప్పుల ఈశ్వర్ సారధ్యంలో బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మరియు పోలీస్ హౌసింగ్ శాఖ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ , పెద్దపల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ రఘువీర్ సింగ్ అమెరికా యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని తెలంగాణలో అడుగు పెట్టిన సందర్భంలో రామగుండం నియోజకవర్గం మరియు పట్టణ బిఆర్ పార్టీ అధ్యక్షులు బోడ్డుపల్లి శ్రీనివాస్ హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్ట్లో ఘనంగా స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మూడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్,తిలక్ నగర్ పట్టణ అధ్యక్షులు,చే లకలపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి పవర్ హౌస్ గుట్ట పై వెలసిన ధనుర్బాణ ఆంజనేయస్వామి ని దర్శించుకున్న మనాలి ఠాకూర్ మాస్టర్ నిదీష్ ఠాకూర్



రామగుండం,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ మరియు వారి చిన్న కుమారుడు మాస్టర్ నీదిష్ ఠాకూర్ రామగుండం బి పవర్ హౌస్ గుట్టపై కొలువైన పవిత్ర ధనుర్బాణ రామాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ు "రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కు భగవంతుడు ఎల్లవేళలా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగాలని ప్రార్థిస్తున్నాం" అన్నారు.అలాగే ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో, అభివృద్ధితో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారని తెలిపారు.

## సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ను కలసి పలు సమస్యలపై చర్చించిన ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



రామగుండం,14 జూన్ (క్రాంతి న్యూస్ ): సింగరేణి సిఎండి బలరాం నాయకులు కలిసి పలు సమస్యలపై చర్చించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేకంగా గత నాలుగు నుంచి ఐదు మెడికల్ బోర్డుల్లో "రిఫర్ ఫర్ హయ్యర్ సెంటర్" కింద నేపథ్యమున్న కార్మికులను ఎనిమిది నెలలుగా తిరిగి బోర్డుకు పిలవకపోవడం వల్ల, వారి జీతాలు, పెన్షన్ నిలిపివేయబడి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలియజేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, సులభ్ కార్మికుల సమస్యలపై దృష్టి సారించారు. సింగరేణిలో పనిచేస్తున్న సులభ్ కార్మికులకు అన్యాయంగా వ్యవహరించడమేకాకుండా, కాంట్రాక్ట్ను సులభ్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు అప్పగించడం వల్ల కార్మికులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి మేలు చేసే విధంగా నిష్పక్షపాతంగా ఉండే ఏజెన్సీకి కాంట్రాక్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వినతులపై సానుకూలంగా స్పందించిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తర్వాత, సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెట్టడంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా, గోదావరిఖని ఇల్లందు క్లబ్‌లో మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్ సింగరేణి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , మరియు ఆర్జీ-1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల్ నెరవేర్చే దాకా నిద్రపోనివం - వనమా

### బి ఆర్ ఎస్ నేతలతో సమావేశంలో మాజీ మంత్రి వ్యాఖ్యలు



భద్రాద్రి కొత్తగూడెం ,14 జూన్ (క్రాంతి న్యూస్ ): : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మరియు 420 వాగ్దానాలను నెరవేర్చే వరకూ తమ పోరాటం ఆగదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వరని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన బి ఆర్ ఎస్ మండల, పట్టణ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అస్తవ్యస్తంగా మారిందని, ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపై తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, బి ఆర్ ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ ఎస్ నాయకులు కెసిఆర్ మరియు కె టి ఆర్ పైన అక్రమ కేసులు బనాయించి రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. కె టి ఆర్ కి రెండవసారి ఎ సి బి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, కెసిఆర్ మరియు కేటీఆర్ లను ఎవరూ అడ్డుకోలేరు. త్వరలోనే మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది," అని వనమా ధీమా వ్యక్తం చేశారు.

## కార్మిక శాఖ మంత్రిగా నియమితులై తొలిసారిగా చెన్నూరు నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామికి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



రామగుండం,14 జూన్ (క్రాంతి న్యూస్ ): మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.కిగజ్వెల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దకాల్వల, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద బాణాసంచా కాల్చి మంత్రికి డీజే సప్పుళ్ల, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికి గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు...జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషంఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేసానని గెలిపించారు నేను ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా, అక్రమాలు లేకుండా అభివృధి చేస్తాను ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చేపించాను అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా అవకాశం ఇచ్చారు రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు ఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివృద్ది చేస్తాను ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇస్తుంది నేను విద్య పైన దృష్టి పెట్టీ సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నాను. అని అన్నారు అనంతరం జైపూర్,భీమారం మీదుగా చెన్నూర్ వరకు భారీ బైక్ ర్యాలీ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. పాల్గొన్నారు.

## అనాధమృతదేహానికి అంతక్రియలు నిర్వహించిన ఏం.డి.ఆర్ ఫౌండేషన్



పటాన్ చెరు,14 జూన్ (క్రాంతి న్యూస్ ): అమీన్ పూర్ మండలం బీరంగూడలోని ఎంపీపీఎస్ స్కూల్ సమీపంలోని టిఫిన్ సెంటర్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆకస్మాత్తుగా కింద పడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు అన్ని మార్గాల ద్వారా ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా, అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో పోలీసులు ఏం డి ఆర్ ఫౌండేషన్ ను ఆశ్రయించారు. దీంతో అనాధ మృతదేహానికి అంతక్రియ నిర్వహించిన ఏం డి ఆర్ ఫౌండేషన్ సభ్యుడు మధు.

## రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ,14 జూన్ (క్రాంతి న్యూస్ ): ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడునున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.


## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసిన ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్




రామగుండం,14 జూన్ (క్రాంతి న్యూస్ ): రామగుండం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా రక్తదానం చేసి మానవతా విలువలకు గౌరవం చాటారు. తన ఉదాహరణతో యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తూ మంచి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సింగరేణి అధికారులు, స్థానిక యువత, గణనీయమైన సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన తర్వాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "రక్తదానం ఒక ప్రాణదానం. ఇది చేసే వారు నిజమైన హీరోలు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలి. దీనివల్ల ఎదుటి జీవితాన్ని రక్షించడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది" అని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు ఎప్పుడూ భద్రంగా ఉండేలా చూడాలని, అత్యవసర సమయంలో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నది ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. ఆసుపత్రి వర్గాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేస్తూ యువతీయువకులు 'జీవితం కోసం బహుమానం రక్తదానం' అనే నినాదంతో ముందుకు రావడం గమనార్హం. అయితే, ఈ దినోత్సవం ఈ కార్యక్రమం రామగుండం నియోజకవర్గానికి ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ట్రబుల్ సమస్య అధికంగా ఉందా..?



హెల్త్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ):గ్యాస్ ట్రబుల్ సమస్య ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గ్యాస్ అధికంగా ఉత్పత్తి అయ్యేది. ఎందుకంటే వారు శారీరక శ్రమను తగ్గించేవారు కనుక. కానీ ఇప్పుడు అసలు శారీరక శ్రమ ఉండడం లేదు. దీంతో చిన్నారుల్లో సైతం గ్యాస్ ట్రబుల్ సమస్య వస్తోంది. మహిళలు కూడా పెద్ద ఎత్తున గ్యాస్ సమస్యతో సతమతం అవుతున్నారు. దీంతో నలుగురిలో ఉన్నప్పుడూ చాలా ఇబ్బంది పడుతున్నారు. అయితే గ్యాస్ ట్రబుల్ సమస్య తగ్గేందుకు చాలా మంది మెడికల్ స్టోర్‌కు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. కానీ ఆ అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు, గ్యాస్ సమస్య ఇట్టే తగ్గిపోతుంది. అందుకు గాను ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

సోంపు గింజలు..

గ్యాస్ సమస్య ఉన్నవారు భోజనం చేసిన అనంతరం కచ్చితంగా గుప్పెడు మోతాదులో సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. సోంపు గింజల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజలు జీర్ణ వ్యవస్థలో అధికంగా ఉండే గ్యాస్‌ను సులభంగా బయటకు పంపుతాయి. జీర్ణాశయ కండరాలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. సోంపు గింజలను తినలేం అనుకుంటే వాటిని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. అయితే భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఈ నీళ్లను తాగాలి. అదే సోంపు గింజలు అయితే భోజనం చేసిన వెంటనే తినవచ్చు. ఇక అల్లం కూడా జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. భోజనానికి ముందు చిన్న అల్లం ముక్కను తినాలి. లేదా అల్లం రసం సేవించవచ్చు. భోజనం చేసిన తరువాత 30 నిమిషాలకు అయితే అల్లం వేసి మరిగించిన నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ పోతుంది.

వాము..

గ్యాస్ సమస్యను తగ్గించడంలో వాము కూడా బాగానే పనిచేస్తుంది. వాములో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. పురాతన కాలం నుంచి వామును జీర్ణ సమస్యలు తగ్గేందుకు ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదంలో వాముకు ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. అర టీస్పూన్ వాము గింజలను భోజనం చేసిన తరువాత నేరుగా నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. వీలుంటే కాస్త నల్ల ఉప్పుతో కలిపి తినాలి. లేదా వాము గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా చేసినా కూడా గ్యాస్ తగ్గిపోతుంది. జీలకర్ర కూడా గ్యాస్‌ను పూర్తిగా తగ్గిస్తుంది. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో భోజనం చేసిన 30 నిమిషాల అనంతరం తాగుతుండాలి. జీలకర్ర నీళ్లను ఉదయం పరగడుపున లేదా రాత్రి నిద్రకు ముందు కూడా తాగవచ్చు. దీంతో కొవ్వు కరిగి బరువు కూడా తగ్గుతారు.

ఇంగువ..

పెప్పర్‌మింట్‌లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. కనుక ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా జీర్ణాశయ కండరాలు ప్రశాంతంగా మారేలా చేస్తుంది. దీంతో గ్యాస్ సులభంగా బయటకు పోతుంది. భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఒక కప్పు పెప్పర్‌మింట్ టీని సేవిస్తుండాలి. దీని వల్ల జీర్ణాశయంలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. గ్యాస్ తగ్గుతుంది. అలాగే ఆహారంలో ఇంగువను చేర్చుకోవాలి. భోజనం చేసే సమయంలో కూరలపై ఇంగువను చల్లి తింటుంటే గ్యాస్ మాత్రమే కాదు, ఇతర జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే గ్యాస్ సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు.

# అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

హెల్త్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ):పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం



సులభంగా జీర్ణం:అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

యాంటీఆక్సిడెంట్లు అధికం: బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

గుండె ఆరోగ్యానికి మంచిది: వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

మానసిక ప్రశాంతత: పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

కండరాల నొప్పుల నుండి ఉపశమనం: పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం: బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.

ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

చక్కెర స్థాయిలు: అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

బరువు తగ్గాలనుకునే వారికి:బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

వాసన/శిలీంధ్రం:పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

లోపల నల్లగా ఉంటే: తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

# కీళ్ల నొప్పులు తగ్గేందుకు సింపుల్ టిప్స్


హెల్త్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): కీళ్ళనొప్పులున్న వారు తరచూ మందులు మాత్రలు ఉపయోగిస్తుంటారు. కాని కొన్ని ఉపాయాలు పాటిస్తే కీళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.కీళ్ళ నొప్పులు ఎక్కువగా, ఉదయం, సాయింత్రం వేళల్లో కనిపిస్తుంటాయి.కాస్త ఉప్పు కలిపిన నీటిలో చింతాకులు ఉడికించి నొప్పులున్నచోట ఆ నీటిని పోస్తే ఉపశమనం కలుగుతుంది.విటమిన్ సి కి సంబంధించిన పండ్లు అధికంగా తీసుకుంటుంటే సమస్యను దూరంగా పెట్టవచ్చు.నొప్పులున్నచోట యూకలిప్టస్ ఆయిల్ పూసి వేడినీళ్ళతో తాపడం పెట్టాలి. మెత్తటి తువ్వాలు వేడినీళ్ళల్లో ముంచి బాగా పిండిన తర్వాత ఆ వేడి తువ్వాలును నొప్పులున్న చోట పెట్టండి.వారానికి ఒకసారి ఉపవాసం ఉండటం మంచిది.క్యారెట్ జ్యూస్, క్యాబేజ్ సూప్ తీసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గేమార్గం ఆలోచించాలి.



# హెర్బల్ టీ హెల్త్ బెనిఫిట్స్



హెల్త్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): గ్రీన్ టీ, బ్లాక్ టీ, సాంప్రదాయ టీల లోని కొన్ని రకాలు. హెర్బల్ టీలు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులతో రుచిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆ ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.రక్తపోటును నియంత్రించే మందార టీలో యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి.జలుబు, జ్వరం, గొంతునొప్పి, తలనొప్పితో బాధపడేవారు అల్లం టీ తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.పసుపు టీ తాగితే అందులోని కుర్కుమిన్ అనే పదార్థంలో యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీర్ఘకాలిక వ్యాధులను నివారించడం, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేయడంలో బాదం టీ బాగా పనిచేస్తుంది.మునగ ఆకుల టీ తాగితే బరువు తగ్గించుకోవచ్చు, రక్తపోటును, రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో పెడుతుంది.మల్లెపూల టీ తాగితే రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుతుంది.లెమన్‌గ్రాస్ టీ తాగడం వల్ల దగ్గు, జలుబు, జ్వరంతో పాటు తలనొప్పి, కండరాల నొప్పులు, కడుపు నొప్పి తగ్గుతాయి. దాల్చిన చెక్క టీ తాగితే శరీరంలోని వ్యర్థాలను తొలగించి శరీరాన్ని పరిశుభ్రం చేస్తుంది.గ్రీన్ టీ అధిక రక్తపోటును, కాంజేస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ వంటి గుండె సంబంధిత వ్యాధులను రాకుండా ఆపుతుంది.జామ ఆకుల టీని తాగితే శ్వాస సంబంధ సమస్యలు తగ్గుతాయి. జలుబూ, దగ్గూ నెమ్మదిస్తాయి.





# వర్షం కారణంగా మ్యాచ్ రద్దు..! రెండు టీమ్స్‌కు చెరో పాయింట్..



స్పోర్ట్స్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్ రెండవ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. శ్రీమంత్ మాధవరావు సింధియా క్రికెట్ స్టేడియంలో జబల్పూర్ రాయల్ లయన్స్, భోపాల్ లెపార్డ్స్ మధ్య మ్యాచ్ మొదలైంది కానీ, మొదటి ఇన్నింగ్స్ కూడా పూర్తి కాలేదు. ఈ టోర్నమెంట్ రెండవ సీజన్ గురువారం ప్రారంభమైంది. ఈ సీజన్లో ఇది రెండవ మ్యాచ్. ఈ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన తర్వాత, రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. జబల్పూర్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. వారి నిర్ణయం సరైందే అని అనిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భోపాల్ పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. అప్పటికీ కేవలం 55 పరుగులు మాత్రమే చేసింది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తన ప్రతిభను ప్రదర్శించిన తర్వాత MPL రెండవ సీజన్ ఆడటానికి వచ్చిన అనికేత్ వర్మకు మంచి ఆరంభం లభించలేదు. అతను సిక్స్ కొట్టిన తర్వాత అవుట్ అయ్యాడు. గత సీజన్‌లో అనికేత్ ఈ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. అదే సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కూడా తనే కొట్టాడు.

భోపాల్ కేవలం 90 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ మాధవ్ తివారీ లోయర్ ఆర్డర్‌లో బాధ్యత వహించాడు. MPLలో పాల్గొన్న తర్వాత మాధవ్ కూడా IPLలో ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగమయ్యాడు. అక్కడ కూడా అతను చాలా ప్రశంసలు అందుకున్నాడు. మాధవ్ 20 బంతుల్లో అజేయంగా 31 పరుగులు చేశాడు. 16 ఓవర్ల తర్వాత భోపాల్ 6 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది.

దీని తర్వాత, వర్షం మొదలైంది. మ్యాచ్ నిలిపివేయాల్సి వచ్చింది. గంటన్నర కంటే ఎక్కువసేపు వేచి చూసిన తర్వాత కూడా, వర్షం మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకపోవడంతో, మ్యాచ్ అధికారులు దానిని రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు.

# టీమిండియాతో టీ20 సిరీస్.. ఇంగ్లండ్ జట్టు ప్రకటన! స్టార్ ప్లేయర్ రీ ఎంట్రీ

స్పోర్ట్స్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ):భారత మహిళలతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు 14 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు నాట్ స్కివర్ బ్రంట్ సారథ్యం వహించనుంది.



ఇక క్రికెట్ నుంచి తాత్కాలిక విరామం తీసుకున్న స్టార్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ తిరిగి జట్టులోకి పునరాగమనం చేసింది.

గత నెలలో స్వదేశంలో వెస్టిండీస్‌తో మహిళలతో జరిగిన వైట్‌బాల్ సిరీస్‌లకు ఎక్లెస్టోన్ దూరంగా ఉంది. మానసిక ఒత్తిడి కారణంగా కొన్ని రోజుల పాటు ఆటకు దూరంగా ఉండాలని సోఫీ నిర్ణయించుకుంది. కానీ ఇప్పుడు టీమిండియా సిరీస్ నేపథ్యంలో స్టార్ స్పిన్నర్ తన మనసును మార్చుకుంది.

ఎక్లెస్టోన్ రాకతో మరో స్పిన్నర్ సారా గ్లెన్ జట్టులో చోటు కోల్పోయింది. అదేవిధంగా గత నెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20లో గాయపడిన మాజీ కెప్టెన్ హీథర్ నైట్ ఇంకా కోలుకోలేదు. దీంతో ఈ సిరీస్‌కు ఆమె దూరంగా ఉండనుంది.

ఈ టీ20 సిరీస్ జూన్ 28 నుంచి ప్రారంభం కానుంది. కాగా టీ20 సిరీస్ తర్వాత భారత్-ఇంగ్లండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. మరోవైపు భారత పురుషుల జట్టు కూడా ఇంగ్లండ్ పర్యటనలో ఉంది. టీమిండియా ఆతిథ్య జట్టుతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది.

భారత్‌తో టీ20లకు ఇంగ్లండ్ జట్టు

నాట్ స్కైవర్-బ్రంట్ (కెప్టెన్), ఎమ్ ఆర్లాట్, టామీ బ్యూమాంట్, లారెన్ బెల్, ఆలిస్ కాప్సే, చార్లీ డీన్, సోఫియా డంక్లీ, సోఫీ ఎక్లెస్టోన్, లారెన్ ఫైలర్, అమీ జోన్స్, పైజ్ స్కోల్ఫీల్డ్, లిన్సే స్మిత్, దాని వ్యాట్-హాడ్జ్, ఇస్సీ వాంగ్

ఇంగ్లండ్‌తో టీ20లకు భారత జట్టు:

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా , హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, సరణ్య గధావ్, క్రాంతి గధవ్ రెడ్డి

భారత వన్డే జట్టు:

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ , యాస్తికా భాటియా, తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చారణి, అమంజోత్ కౌర్, అరుంధతి గద్వారెడ్, శ్రీ చరణి, అమంజోత్ కౌర్, అరుంధతి గద్వారే.

# ఉప్పల్‌లో భారత్, కివీస్ టీ20 మ్యాచ్!



స్పోర్ట్స్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు తీపి కబురు! నగరంలోని ఉప్పల్‌లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరో ధనాధన్ పోరుకు ఆతిథ్యమివ్వనుంది. వచ్చే ఏడాది జనవరిలో భారత పర్యటనకు రానున్న న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ ఆడనుంది. మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు గాను కివీస్ జట్టు జనవరిలో భారత్‌కు రానుంది. ఈ మేరకు బీసీసీఐ.. హైదరాబాద్‌తో పాటు జైపూర్, మొహాలి, ఇండోర్, రాజ్‌కోట్, గువహతి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికలను ఖరారు చేసినట్టు సమాచారం. శనివారం జరుగబోయే బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ వెలువడనుంది. ఉప్పల్‌లో చివరిసారిగా భారత్.. నిరుడు అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ఆడగా ఆ పోరులో టీమ్‌ఇండియా ఏకంగా పొట్టి క్రికెట్‌లో తమ అత్యధిక పరుగుల రికార్డు (297/6)ను నమోదుచేసిన విషయం విదితమే.

# ఛాంపియన్ దక్షిణాఫ్రికాకు ప్రైజ్‌మనీ ఎన్ని కోట్లంటే?

స్పోర్ట్స్ న్యూస్ ,14 జూన్ ( క్రాంతి న్యూస్ ): దక్షిణాఫ్రికా బ్యాటర్లలో ఐడెన్ మార్క్రమ్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. 207 బంతులు ఎదుర్కొన్న మార్క్రమ్.. 14 ఫోర్ల సాయంతో 136 పరుగులు చేశాడు. అతడితో పాటు టెంబా బావుమా(64) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు, హాజిల్‌వుడ్, కమ్మిన్స్ తలా వికెట్‌సాధించారు.




దక్షిణాఫ్రికా ప్రైజ్‌మనీ ఎన్ని కోట్లంటే?

ఇక వరల్డ్ ఛాంపియన్స్‌గా నిలిచిన దక్షిణాఫ్రికాకు ఎంతో ప్రైజ్‌మనీ దక్కింది, రన్నరప్ ఆస్ట్రేలియాకు ఎంతో మొత్తం లభించిందో తెలుసుకుందాం. తొలిసారి డబ్ల్యూటీసీ విజేతగా నిలిచిన ప్రొటీస్‌కు టెస్టు ఛాంపియన్ షిప్ గదతో పాటు ప్రైజ్‌మనీ కింద 3.6 మిలియన్ల డాలర్లు( భారత కరెన్సీలో సుమారు రూ.31.05 కోట్లు) లభించింది. గత రెండు ఎడిషన్‌లతో పోలిస్తే.. ప్రైజ్ మనీని ఈసారి రెండింతలు ఐసీసీ పెంచింది.

ఇక రన్నరప్ ఆస్ట్రేలియాకు 2.1 మిలియన్ల డాలర్ల (రూ.18.63 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కింది. ఇక డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచిన భారత జట్టుకు 1.44 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 12. 42 కోట్లు) క్యాష్ ప్రైజ్ అందనుంది.



WTC 2025 ప్రైజ్‌మనీ వివరాలు

సౌతాఫ్రికా: రూ. 31.05 కోట్లు
ఆస్ట్రేలియా: రూ. 18.63 కోట్లు
ఇండియా: రూ. 12.42 కోట్లు
న్యూజిలాండ్: రూ. 10.35 కోట్లు
ఇంగ్లండ్: రూ. 8.28 కోట్లు
శ్రీలంక: రూ. 7.24 కోట్లు
బంగ్లాదేశ్: రూ. 6.21 కోట్లు
వెస్టిండీస్: రూ. 5.17 కోట్లు
పాకిస్తాన్: రూ. 4.14 కోట్లు



# మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్..

టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.




# సక్సెస్ అంటే.. స్వేచ్ఛగా ఉండడమే : సమంత

స్వేచ్ఛను పొందడమే విజయమన్నారు అగ్ర కథనాయిక సమంత. సమంత ప్రధాన పాత్రలో సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. విరామం తీసుకోవడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. విరామం తీసుకున్న తర్వాత విజయానికి నిర్వచనం మారిందని అర్థమైందన్నారు.

"విజయానికి నిర్వచనం ఏంటంటే.. స్వేచ్ఛ అని వెంటనే చెబుతాను. అభివృద్ధి చెందడం, పరిణితి సాధించడం, బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో స్వేచ్ఛ. అదే విజయం. రెండేళ్లుగా నా సినిమా విడుదల కాలేదు. ఈ విరామం సమయంలో నేను స్వేచ్ఛగా ఉన్నాను. నా చుట్టూ ఉన్న వాళ్లు గతంతో పోలిస్తే నేనిప్పుడు విజయం సాధించానని భావించడం లేదు. కానీ, నా దృష్టిలో నేను గతం కంటే ఎక్కువ సక్సెస్‌ఫుల్‌గా ఉన్నాను. నేను చేస్తోన్న ఎన్నో పనులు నాకు ఉత్సాహానిస్తున్నాయి. వాటిని పూర్తిచేయడం కోసం ప్రతిరోజు ఎంతో ఆనందంగా నిద్ర లేస్తున్నాను" అని సమంత చెప్పారు.

ఇక సినిమా విషయానికొస్తే.. సమంత బిగ్‌స్క్రీన్‌పై పూర్తిస్థాయిలో కనిపించి రెండేళ్లు అవుతోంది. ఇటీవల వచ్చిన 'శుభం'లో మాతాజీ అనే అతిథి పాత్రలో మెరిశారు. తొలిసారి నిర్మాణరంగంలోకి అడుగుపెట్టి 'శుభం'తో ప్రశంసలు అందుకున్నారు. అలాగే 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు. ఈ నెలలో ఈ చిత్రం ప్రారంభం కానుంది. దీని తర్వాత వరుస చిత్రాలతో అలరిస్తానని ఇటీవల తెలిపారు.





# మీకు ఆ బాధ అక్కర్లేదు

యూత్‌లో విపరీతమైన క్రేజ్ ఉన్న కథానాయికల్లో మలయాళ భామ మమితాబైజు ఒకరు. 2017లో మలయాళ సినిమా 'సర్వోపరి పాలకరన్' చిత్రంతో తెరంగేట్రం చేసి, ఓ డజను మలయాళ సినిమాల్లో నటించిన ఈ భామకు 'ప్రేమలు' సినిమా పెద్ద బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఫ్యాన్స్‌తో చిట్‌చాట్‌ని నిర్వహించింది మమితా. ఈ సందర్భంగా వాళ్లడిగిన ప్రశ్నలకు చలాకీగా సమాధానాలిచ్చింది. 'స్టార్‌లతో ఎందుకు నటించడం? నువ్వు పాటల్లో కనిపించి మాయమైతే మాకు నచ్చదు..' అని ఓ అభిమాని అడిగితే.. 'మీకు ఆ బాధ అక్కర్లేదు.

అలాంటి పాత్రలు పొరపాటున కూడా చేయను. ప్రస్తుతం చేస్తున్న సినిమాలన్నీ నాకు మంచి పేరు తెచ్చేవే.' అని సమాధానమిచ్చింది మమిత. 'నిన్ను ప్యూర్ లవ్‌స్టోరీలో చూడాలనుంది.. చేయొచ్చుగా?' అని మరో అభిమాని అడిగితే.. 'ప్రదీప్ రంగనాథన్‌తో చేస్తున్న 'డ్యూడ్'తో మీ కోరిక తీరుతుందిలే..' అని జవాబిచ్చింది. 'స్వతహాగా మీకు ఎలాంటి కథలిష్టం?' అని ఇంకో అభిమాని అడిగితే.. 'మనం యూత్ కదా.. యూత్‌ఫుల్ లవ్‌స్టోరీలంటే ఇష్టం..' అని అందంగా నవ్వేసింది మమతా బైజు.

# నేనెంతో ఇబ్బందిపడ్డా: మధుబాల

రోజా'తో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు.

"స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నా. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్‌లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బందిపెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్‌ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైంది" అని మధుబాల చెప్పారు.

సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్‌లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమాలు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్'లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్‌లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com